ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. UPSC, PSC లు నియామకాల్లో అభ్యర్థుల నిజాయితీ, నిబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా ఛైర్ పర్సన్ ల సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

2. మూడు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ చేరుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

3. ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్ వద్ద పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అధ్యయనం చేయిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేశారు.

**4.** తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ముందు 41 మంది మావోయిస్టులు ఈరోజు లొంగిపోయారు.

**PRESIDENT - NATIONAL CONFERENCE OF STATE PSCS:**

అవకాశాలలో సమానత్వం కోసం కృషి చేయడంతో పాటు , ఫలితాలలో సమానత్వం అనే లక్ష్యాన్ని సాధించడానికి కూడా దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ప్రయత్నించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో జరుగుతున్న రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఈరోజు ప్రారంభించిన అనంతరం రాష్ట్రపతి ప్రసంగిస్తూ ,

యూపీఎస్సీ, పీఎస్సీలు తాము నియమించే అభ్యర్థుల నిజాయితీ , నిబద్ధతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

(Sound byte- President about Constitutional Ideals)

అంతకుముందు, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. నియామక ప్రక్రియల అన్ని దశలలో పారదర్శకత, సమయానుకూల నియామకాలపై నొక్కి చెప్పారు.

(Sound byte- Governor)

చట్టబద్ధంగా బలమైన నియామక వ్యవస్థలను బలోపేతం చేయడానికి హైదరాబాద్‌లోని నల్సార్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర PSCల క్రియాశీల భాగస్వామ్యంతో 100 మైలురాయి తీర్పుల సంకలనం రూపొందిస్తున్నట్లు UPSC చైర్ పర్సన్ అజయ్ కుమార్ అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం రాష్ట్ర PSCలు, UPSCలు ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలలో ఎదుర్కొంటున్న సవాళ్లు , సమస్యలతో పాటు సంస్కరణలను చర్చించడానికి ఒక వేదికగా ఉపయోగపడనుంది.

---MSL

**సీఈసీ**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సీఈసీకి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సహా ఎన్నికల విభాగానికి చెందిన ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా జ్ఞానేశ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బూత్ లెవల్ అధికారులతో రవీంద్రభారతి ఆడిటోరియంలో సమావేశం నిర్వహించనున్నారు. అలాగే గోల్కొండ కోట , హుస్సేన్‌సాగర్, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి ప్రముఖ చారిత్రక , సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించనున్నారు. శ్రీశైలం

పర్యటన పూర్తిగా ఆధ్యాత్మిక , భక్తి పరమైనదిగా ఉండగా , ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి అధికారిక సమావేశాలు లేవని అధికారులు తెలిపారు.

జీఎస్

**డిప్యూటీ సీఎం**

సింగరేణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నైనీ కోల్ బ్లాక్ పిట్ హెడ్ వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తెలంగాణ అధికారుల బృందం అధ్యయనం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజీ తో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తెలంగాణ కు సంబంధించిన ఇంధన శాఖ అధికారుల బృందం నైనీ ప్రాంతాన్ని సందర్శించి అంచనాలు రూపొందిస్తుందని ఆ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

పీఎస్

**పొన్నం ప్రభాకర్**

రాష్ట్రంలో ఇప్పటి వరకు 1 లక్షా 59 వేల 304 ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రభుత్వం 806 కోట్ల రూపాయల పైచిలుకు రాయితీ ఇచ్చినట్లు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈరోజు హైదరాబాద్ లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు, డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ఢిల్లీలో నెలకొన్న కాలుష్య పరిస్థితి హైదరాబాద్ కు రావొద్దనే లక్ష్యంతో జీవో నెంబర్ 41 కింద ఈవీ పాలసీ తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించి 20 శాతం ఈవీ వాహనాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి సరిపడే లా ఛార్జింగ్ స్టేషన్లు , ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

జీఎస్

**మీడియా అకాడమీ**

రెండేళ్ల పాలనలో ప్రజా ప్రభుత్వం తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో ఈరోజు నిర్వహించిన పునశ్చరణ తరగతుల్లో మంత్రి మాట్లాడుతూ ... ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నా రు. సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి వినియోగించాలని అన్నారు.

జీఎస్

**లోక్ సభ వాయిదా**

పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈనెల ఒకటవ తేదీన ప్రారంభమైన శీతాకాల సమావేశాలు 19 రోజులు కొనసాగాయి. సభను వాయిదా వేసే ముందు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ముగింపు ప్రసంగం చేస్తూ... సభ 111 శాతం మేరకు ఉత్పాదకత కనబరిచిందని చెప్పారు.

NSD

**గడ్డం వివేక్**

చెన్నూరు మున్సిపాలిటీలో తొమ్మిదిన్నర కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయ భవనాన్ని, అంబేద్కర్ భవనాన్ని రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

సౌండ్ బైట్... వివేక్ వెంకటస్వామి

పిటిసి, మంచిర్యాల

**లొంగుబాటు**

తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ముందు 41 మంది మావోయిస్టులు ఈరోజు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు ప్లాటూన్ కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా కమిటీ సభ్యులు, 23 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు తెలంగాణ వాసులు, 39 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా డీజీపీ తెలిపారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 ఆయుధాలు, 733 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ పునరావాస విధానానికి అనుగుణంగా డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయల చొప్పున అందజేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. కాగా, ఈ యేడాది ఇప్పటివరకు మొత్తం 509 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు చెప్పారు.

పీఎస్

**జైళ్లు**

స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్ఐసీఏ), రీజినల్ రిట్రీట్ –2025 ఈరోజు హైదరాబాద్‌లో మొదలైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వార్డర్ నుంచి డిప్యూటీ జైలర్ స్థాయి వరకు చెందిన జైళ్ల శాఖ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ తొలిసారిగా ఈ రాష్ట్ర స్థాయి రిట్రీట్ ను నిర్వహిస్తోంది. ఫీల్డ్ స్థాయి సిబ్బంది అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను నేరుగా తెలుసుకోవడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చల్లో వచ్చిన సూచనలు, సమస్యలను సమీక్షించి, తగిన చర్యలు తీసుకోనున్నారు.

పీఎస్

**రాం చందర్ రావు**

పార్లమెంటులో ఆమోదం పొందిన వికసిత భారత్ రోజ్ గార్, అజీవిక హామీ మిషన్ పై కావాలనే కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు

అన్నారు. నిర్మల్ జిల్లా లో బిజెపి మద్దతుతో స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచ్ , ఉప సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడు తూ... కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి ఒక లక్ష కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే మో ది ప్రభుత్వం 11 ఏళ్లలో 8 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.

పిటిసి, నిర్మల్

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు వీచే అవకాశం ఉందని, కనిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడించింది.

పీఎన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

సిపిఆర్ పై అందరూ అవగాహన పెంచుకోవాలని , కార్డియాక్ అరెస్ట్ సమయంలో ఈ ప్రక్రియ ద్వారా మళ్ళీ పునర్జీవం ఇచ్చే అవకాశం ఉందని , రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అనస్థీషియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి అన్నారు. ఈరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...

బైట్ ... డాక్టర్ నాగార్జున చక్రవర్తి

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**జ్ఞానేష్ కుమార్**

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలం వెళ్తున్న భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా మున్ననూర్ లోని మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ

పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఘన  స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**ఆర్టీసీ**

ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో ఈరోజు ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.   డ్రైవింగ్ లో ఉన్నప్పుడు సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని అన్నారు.  ఆర్టీసీ అంటే ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని      ,  దానిని వమ్ము చేయకుండా చూడాలన్నారు.

**పీటీసీ – వరంగల్**

**గుండె**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో రేపు చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య చికిత్సల శిబిరం నిర్వహిస్తున్నట్లు  జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ తెలిపారు. గతంలో గుండె జబ్బులు ఉన్నట్లయితే 18 సంవత్సరాల వయసున్న పిల్లలందరినీ పరీక్షిస్తామని, పై లక్షణాలున్న పిల్లలను వైద్య శిబిరానికి తీసుకురావాలని  కోరారు.

పిటిసి, నిర్మల్

**FSSAI లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా**

ఆహార భద్రత, నాణ్యత తనిఖీ నియంత్రణ సంస్థ  FSSAI ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా  కేంద్రంతో పాటు నారాయణఖేడ్ లో  ఆహార వ్యాపార నిర్వాహకుల కొరకు  రేపు  లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా

నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృత శ్రీ తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిటిసి, సంగారెడ్డి

**ప్రవేశాలు**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి ఐదు , తొమ్మిది తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా సమన్వయ అధికారి డి ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి , ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చేనెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో సీట్లు ఉన్నాయని, ఒక్కో పాఠశాలలో 80 మందికి అవకాశం ఉందన్నారు.

**పీటీసీ – వరంగల్**